


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 26-04-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 186 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ప్రకృతి వ్యవసాయంపై మరింత పరిశోధన జరగాలి

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి (విజయభాను న్యూస్) : సహజ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సోమవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వాటిని ఆర్బీకే(రైతు భరోసా కేంద్రం)ల ద్వారా అందిస్తున్నాం. ప్రకృతి వ్యవసాయం పై మరింత పరిశోధన జరగాలి. నేచురల్ వ్యవసాయం కోసం కేంద్రం 90:10 నిష్పత్తిలో నిధులివ్వాలి" అని సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆర్బీకేలపై నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ఆర్బీకేలు అందిస్తున్న సేవలు నిజయంగా అభినందనీయమని తెలిపారు.

## విశాఖ అభివృద్ధి చెందితే
# బాబుకు కడుపు మంట

- విశాఖ రాజధానైతే అమరావతిలో చంద్రబాబు బినామీల భూముల రేట్లు తగ్గిపోతాయన్న బాధ, భయం
- విశాఖలో ఎప్పుడో లక్షలాది మందికి అందాల్సిన ఇళ్లపట్టాలు అందకుండా బాబు మనుషులే కోర్టులకెళ్లారు
- చివరికి రుషికొండ తవ్వకాలపైనా దుర్మార్గమైన కథనం ప్రచురించారు. కేంద్ర అనుమతులున్నా అక్కసుతో విషపు రాతలు
- కేంద్రం నుంచి సీఆర్‌జడ్ అనుమతులున్నా లేవని రాశారంటే విశాఖపై ఎంత అక్కసు ఉందో అర్థం చేసుకోవచ్చు

**- రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ అభివృద్ధి చెందటం చంద్రబాబుకు, ఎల్లో మీడియాకు ఎప్పుడూ కడుపు మంటగానే ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు మరియు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధి పై చంద్రబాబు అండ్ కో చేస్తున్న ఆరోపణలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని వస్తోందంటే.. ఏడ్చిన వ్యక్తులు ఎవరన్నది అందరికీ

తరువాయి 2లో..

## ప్రతీ ఒక్కరూ దోమ తెరలను
# వినియోగించుకోవాలి

**ఆరోగ్య మంత్రి విడదల రజిని**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా సర్క్యూట్ హౌస్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని, మలేరియా వ్యాధి నివారణ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ప్రతీ ఒక్కరూ దోమ తెరలను వినియోగించుకోవాలని తద్వారా దోమల ద్వారా వ్యాపించు వ్యాధులు నివారించుకోవచ్చని తెలియచేసారు. డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధి వ్యాప్తి చేయు దోమలు మంచినీటి వనరులు, ఇంటి పరిసరాలలో పెరుగుతాయి. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఫ్రై డే - డ్రై డే గా పాటించాలని సూచించారు. విశాఖపట్నం జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రములు, ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమములు చేపట్టడం జరుగుతుందని తెలియచేసారు. డెంగ్యూ, మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్స ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమమునకు గౌరవ. ఎమ్ ఎల్ ఏ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, మణి, జిల్లా మలేరియా అధికారి మరియు జి.వి.ఎం.సి.వార్డ్ కార్పొరేటర్స్, ఇతర అధికారులు హాజరైనారు.

# అర్హత గల వారందరికి ఇళ్లు

**ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి**

**జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని**



సబ్బవరం (విజయభాను న్యూస్) : : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని వారికే పట్టాలను అందిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుంటుంబ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజని తెలిపారు. సోమవారం ఉదయం మంత్రి సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం లో ఈ నెల 28 పట్టాల పంపిణి

తరువాయి 2లో..

## ఘనంగా కోదండరామాలయ పునఃప్రతిష్టా మహోత్సవం



శ్రీ కోదండరామస్వామి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవం రామతీర్థంలోని బోడికొండ (నీలాచలం)పై సోమవారం అత్యంత ఘనంగా జరిగింది. ఆగమ శాస్త్ర పండితుల పర్యవేక్షణలో, సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని, హనుమన్సమేత శ్రీ సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్టించారు.

వార్త 7లో...



వైయస్సార్ సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడిగా సోమవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు నగరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టాల పంపిణీ విధానం పై మేయర్ సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అర్హులైన వారందరికీ సజావుగా అందించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, ఎం.ఎల్.సి. వంశీకృష్ణ యాదవ్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, జనసేన ఫ్లోర్లీడర్ బి. శెట్టి వసంతలక్ష్మి, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంగుల కవితతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ ప్రభుత్వం వేసిన లే-అవుట్ల మ్యాపులను

తరువాయి 2లో..



# పాలన సంస్కరణల అమలులో ప్రభుత్వం భేష్

## - వచ్చే ఏడాది చివరికి వప్పంగికి వంశధార నీరు - రాజ్యాంగ స్ఫూర్తితోనే సంక్షేమ పథకాల అమలు

### - రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : పాలన సంస్కరణల అమలులో దేశంలోనే అత్యుత్తమ రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని, నిర్ణయాలను ఆచరణ సాధ్యం చేస్తూ ప్రజా ప్రభుత్వాల గౌరవాన్ని మరింత పెంచుతున్నామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. శ్రీకాకుళం రూరల్ మండలం, వప్పంగి జెడ్పి హై స్కూల్ లో రూ.1.62 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 14 అదనపు తరగతుల భవనం, ఇప్పిలి జెడ్పి హై స్కూల్లో రూ.82.99 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతుల సముదాయనికి సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు భవితకు భరోసా అమ్మ ఒడి. మూడేళ్ల క్రితం అందరి సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. పాలన సంబంధ వ్యవహారాల్లో ముఖ్యంగా స్థానిక పాలనలో సమూలంగా మార్పులు చేస్తామఎన్నికల సమయంలో స్పష్టమయిన హామీ ఇచ్చాం. అందులో భాగంగానే విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకు వచ్చాం. అమ్మఒడి ద్వారా బడికి పంపే తల్లుల ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమ చేస్తున్నాం. మన రాష్ట్రంలో చాలా మంది పేదలు తమ పిల్లలను వివిధ సందర్భాల్లో పనులకు పంపించేవాళ్ళు. ఆర్థికంగా కుటుంబానికి అండగా ఉంటారన్న భావనతో చదువును అర్ధంతరంగా నిలిపివేసేవారు. తద్వారా డ్రాపౌట్లు పెరిగిపోయేవి. అలాంటివి వద్దని, బడికి పోయే బిడ్డల చదువులను మరింత ప్రోత్సహించేందుకు రూ.15 వేలు తల్లుల ఖాతాల్లో వేస్తున్నాం.

**జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి**

ఇంటి దగ్గర కూడా లభించని విధంగా నాణ్యమైన పోషకాహారం ప్రభుత్వం బడులలో పెడుతున్నాం. జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక ద్వారా పేదలకు ఆర్థిక లబ్ధి చేకూరింది. నాడు - నేడు అమలు ద్వారా ప్రభుత్వం బడులలో మౌలిక వసతుల కల్పన జరిగి, అనూహ్య మార్పులు వచ్చాయి. పోటీ ప్రపంచంలో బిడ్డలు రాణించేందుకు బోధన విధానాల్లో మార్పు తీసుకు వచ్చి, అందుకు అనుగుణంగా కొత్త తరాన్ని తయారు చేస్తున్నాం. ఇది కదా! అసలైన అభివృద్ధి. భవిష్యత్ కాలంలో పేద మరియు మధ్య తరగతికి చెందిన పిల్లలు స్థిరపడేందుకు, వారి ఉన్నతికి మార్గ దర్శకుడు సీఎం జగన్. విద్యలో మార్పులు చేయడమే కాదు, మానవ వనరుల అభివృద్ధికి దోహదపడడంలోనూ ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తద్వారా జీవన ప్రమాణాల మెరుగుదలతో పాటు ఈ తరహా ప్రణాళికాయుత ప్రతిపాదనల అమలు అభివృద్ధిలో రేపటి వేళ ప్రధాన పాత్ర పోషించనుంది.

**సమూల మార్పులకు శ్రీకారం**

విద్యకు సంబంధించి దేశంలో మన రాష్ట్రం దేశంలో 22వ స్థానంలో ఉంది. సంబంధిత రంగం మెరుగుదలకు, అందులో మార్పులు తీసుకు వచ్చేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు. ధనవంతులు మాత్రమే కార్పొరేట్ చదువులు చదువుకోవాలి అని గడిచిన 40 ఏళ్లలో దృష్టి పెట్టామే తప్పు! పేదల కోసం ఎవ్వరూ ఆలోచన చేయలేదు. వైఎస్సార్ హయాం నుంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చారు. వాటికి కొనసాగింపే నేటి జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు మరియు పథకాలు కూడా !

**ఓర్వలేకే విమర్శలు**

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూడలేక మరియు ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. భవిష్యత్‌లో టీడీపీకి ఓటు వేస్తే బోడి గుండె మిగులుతుంది. ఇప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడయినా తాను ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా నెరవేర్చారా? రాజ్యాంగబద్ధంగా ప్రవేశపెట్టిన పథకాలు అన్ని కేవలం వైఎస్సార్సీపీ హయాంలోనే జరుగుతున్నాయన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలి. ఏ స్కీములోనూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారు ముంగిటకు అందిస్తున్న విషయాన్ని సంబంధిత వ్యక్తులు గమనించాలి. ఒకప్పుడు పెన్షన్ కావాలంటే కలెక్టర్ చెప్పనా జరిగేది కాదు. పింఛను మంజూరు కావాలంటే గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ నాయకులు సిఫారసు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన విధానం, సంబంధిత కార్యాచరణే అందుకు కారణం. మగువల గౌరవం పెంపునకు కృషి మహిళల గౌరవం పెంచేందుకు కృషి చేస్తున్నాం. మహిళా సాధికారికత కోసం, వారిని లక్షాధికారులను చేయడం కోసం డ్వాక్రా గ్రూపుల ఆర్థిక సమృద్ధి కోసం నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కొన్ని పథకాలు ప్రారంభిస్తే, నేడు సీఎం జగన్ మరిన్ని అవకాశాలు కల్పించి వారి హోదా పెంచుతున్నారు. సున్నా వడ్డీ పథకం అమలు చేస్తామని చెప్పి నాడు చంద్రబాబు మోసం చేశారు. అనేక సార్లు బహిరంగ సభలు నిర్వహించి, డ్వాక్రా మహిళలను తీసుకు వెళ్లారు. కానీ ఫలితం లేదు. జగన్ మాత్రం ఎటువంటి హంగూ ఆర్భాటం చేయకుండానే మూడు దఫాల్లో వడ్డీ మాఫీ చేశారు.

ఏడాది చివరికి వంశధార జల్ జీవన్ మిషన్ ద్వారా వప్పంగి గ్రామంలో ఇంటింటికీ మంచినీరు ఇస్తామని హామీ ఇస్తున్నాం. 2023 చివరికి వంశధార నీరు వప్పంగి గ్రామానికి అందిస్తాం. రైతులు వరికి ప్రత్యామ్నాయం వెతుక్కుని సంబంధిత పంటలు సాగు చేసుకోవాలి..అని పేర్కొన్నారు. - వప్పంగిలో గుండ హారిక కు సీఎం ఎమ్ఆర్ఎఫ్ ద్వారా మంజూరు అయిన రూ.లక్ష విలువగల చెక్కు ను అందజేసారు - ఇప్పిలి లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసారు. ఎంపిడివో రామన్, ఎమ్మార్వో వెంకటరావు, ఎమ్ఈఓ కృష్ణారావు, ఇతర మండల స్థాయి అధికారులు, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాస్, వప్పంగి సర్పంచ్ చల్లా వాని దేవి, జెడ్పిటిసి సభ్యులు రుప్పా దివ్య,ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాత బాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, మాజీ జెడ్పి చైర్మన్ ఎచ్చెర్ల సూరిబాబు, వైస్సార్సీపీ నాయకులు చల్లా రవికుమార్, అంబటి శ్రీనివాసరావు, పెద్దిన మురళి, చిట్టి రవికుమార్, గంగు నరేంద్ర, గేదల చాంగల్ రావు, కరణం శ్రీనివాసరావు, ఎచ్చెర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# "డయల్ యువర్ మేయర్" మరియు "స్పందన"



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్" మరియు "స్పందన" కార్యక్రమములు నిర్వహణ విశాఖపట్నం, సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పాత సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, 21 ఫోన్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు అందినవి. స్పందన కార్యక్రమం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరింగ్ విభాగమునకు 05, పట్టణ ప్రణాళికా విభాగమునకు 05, పబ్లిక్ హెల్త్ విభాగమునకు 02, రెవెన్యూ విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 02, జోన్-3 (ఆశీల్మెట్ట) 01, జోన్ 6 (గాజువాక) 01, జోన్-8 (పెందుర్తి), 01, మొత్తము 21 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 39 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 05, మూడవ జోనుకు 08, నాలుగవ జోనుకు 06, అయిదవ జోనుకు 09, ఆరవ జోనుకు 06, ఎనిమిదవ జోనుకు 01, మెయిన్ ఆఫీసునకు 04, మొత్తము 39 ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ కార్యక్రమం అనంతరం వారిరువురు మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, "స్పందన" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సంబందిత అధికారులు తక్షణమే పరిష్కార మార్గం చేపట్టి, సమస్యలు పరిష్కారమైనవీ, లేనివీ ఫిర్యాదు దారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ వారం వచ్చే ఫిర్యాదులు వచ్చే వారం మరలా రాకుండా ఉండేటట్లు నిర్ణీత సమయం లో వాటిని పరిష్కరించాలన్నారు. పైన తెలిపిన ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ. వి. రమణి, ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజినీరు పి. రవి కృష్ణ రాజు, సిసిపి ఎ. ప్రభాకర రావు, సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జెడి(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, పి.డి.(యు.సి.డి) పప్పు నాయుడు, డిఇఒ శ్రీనివాస రావు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిపిఒ సూర్యకుమారి, ఎఫ్.ఎ. ఎ.ఒ. మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, రాజా రావు, వేణు గోపాల్, శివ ప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజ్, గోవింద రావు, తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# అర్హత గల వారందరికి ఇళ్లు

కార్యక్రమానికి ఏర్పాట్లను జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున ,అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బి వి సత్యవతి, ఎమ్మెల్యేలు అదీప్ రాజు, ముత్తం శెట్టి శ్రీనివాస రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సభకు ఏర్పాట్లు, పైలాన్, మోడల్ హౌస్ మొదలైన వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభకు వచ్చిన లబ్ధి దారులు ఎవరూ ఇబ్బంది పడకుండా ఏర్పాట్లుగావించాలన్నారు. వారికి మంచి నీరు, మజ్జిగ అందించాలన్నారు. 28వ తేదిన నిర్వహిస్తున్న పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లను జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున మంత్రికి వివరించారు. తదుపరి మంత్రి పాత్రి కేయులతో మాట్లాడుతూ సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం లో 313 ఎకరాలలో 9000 ప్లాట్లను లబ్దిదారులకు అందించడానికి ఏర్పాట్లు గావిస్తున్నామని వివరించారు. ఇది చరిత్రలో నిలిచి పోతుందని, ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 73 లేఅవుట్ లలో 1,23,000 మందికి పట్టాలను అందివ్వనున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి చొరవ, గుండె ధైర్యం హర్షణీయమన్నారు.విశాఖ జిల్లా అభివృద్ధిలో తోడ్పాటునందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జాయింట్ కలక్టర్ కల్పన కుమారి, ఎం ఎల్ సి వరుదు కళ్యాణి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## పట్టాల పంపిణీ విధానం పై మేయర్ సమీక్ష

చూపిస్తూ, ఆయా వార్డుల దగ్గరగా ఉన్న లే-అవుట్ లకు లాటరీ వేసే విధానం, ఏ విధంగా ర్యాండమైజేషణ్ జరుగుచున్నది ఒక్కటి, రెండు వార్డులను తీసుకొని ట్రయల్ రన్ నిర్వహించి సభ్యులకు చూపించారు. సభ్యులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ సభ్యుల సూచనలను కూడా పరిగణలోకి తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

అనంతరం కేంద్ర, గృహ నిర్మాణాల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో సూరత్ లో జరిగిన సదస్సులో పర్యావరణ పై నిర్వహించిన పోటీలలో విశాఖకు "4 స్టార్" రేటింగ్ రావడంపై సభ్యులందరూ కమిషనర్ అభినందించారు.

## విశాఖ అభివృద్ధి చెందితే

# బాబుకు కడుపు మంట

తెల్సు. అందులో నెంబర్ వన్ ర్యాంక్ వీరిదే. ఉత్తరాంధ్ర ఏమాత్రం తల ఎత్తుకొని నిలబడినా బినామీ భూముల రేట్లు అమరావతిలో తగ్గిపోతాయన్న బాధ, భయం.. చంద్రబాబుకు, రామోజీకి ఎప్పుడూ ఉంది. కాబట్టే.. ఎప్పుడు కుదిరితే అప్పుడు విశాఖ మీద విషం కక్కుతున్నారు. విశాఖలో ఏ అభివృద్ధి జరగకూడదని ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాల్ని నిర్మిస్తుంటే వెంటనే వెళ్లి కోర్టులో స్టే తీసుకు వచ్చారు. విశాఖలో పేదలకు అందరితో పాటు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదని వీరి మనుషులే.. కోర్టులకు వెళ్లారు. తద్వారా లక్షల మందికి ఏనాడో అందాల్సిన ఇళ్ల పట్టాలు అందకుండా పేదల నోరు కొట్టే కార్యక్రమం చేశారు.

- విశాఖ సమీపంలో ఎయిర్‌పోర్టు, అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ఇదే తెలుగుదేశం కుట్ర పూరితంగా పిటిషన్లు వేయించింది. చివరికి.. ఇక్కడ ఎయిర్‌పోర్టు రాకుండా ఆపాలని.. బాబు మనుషులు వ్యవస్థల మేనేజ్‌మెంట్‌కు కూడా దిగారు. ఎందుకు ఇంత దిగజారారని .. మొత్తంగా ఉత్తరాంధ్ర తరుపున వీరిని ప్రశ్నిస్తున్నాం.

- ఇక ఈరోజు రుషికొండ సాగరతీరంలో పరిమితులకు మించి ప్రభుత్వం తవ్వకాలు జరుపుతోందంటూ ఒక దుర్మార్గమైన ఐటం ప్రచురించారు. చివరికి సీఆర్‌జడ్ అనుమతులు కూడా వీరికి కనిపించటం లేదు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు వచ్చిన తర్వాత కూడా సీఆర్‌జడ్ అనుమతులు లేవంటూ వార్త రాయాలంటే ఎంత అక్కసు ఉండాలో.. అర్థం చేసుకోవచ్చు.

- కేంద్ర ప్రభుత్వ అనుమతులన్నీ.. తీసుకొని ఇక్కడ ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నారు. ఇంతకుముందు అక్కడ భవనాలు ఉండేవి. ఆ విషయం కూడా ఈనాడు వేసిన ఫొటోలే కనిపిస్తోంది. ఎక్కువ భవనాలు నిర్మించుకుంటే.. అవి కూడా సీఆర్‌జడ్ పరిమితులకు లోబడి.. నిర్మించుకుంటే.. రామోజీ, చంద్రబాబు ఎందుకు బాధపడుతున్నారంటే.. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందితే, విశాఖలో భారీ అభివృద్ధి కనిపిస్తే.. బాబుకు కొనిపించిన బినామీ భూములకు ఇక రేట్లు రావని.. భయపడిపోతున్నారు. మరి, ఇంతటి దుర్మార్గుల్ని భరించి ఊరుకోవాలా? పేపర్లు చదవటం మానేయాలా అన్నది..ప్రజలు నిర్ణయించుకోవాలని మంచి అమృతం పిలుపునిచ్చారు.



అంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు విశాఖ ఇంచార్జి మంత్రి విడదల రజిని మంత్రి గా ప్రమాణ స్వీకరం చేసి మొదటిసారిగా విశాఖ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.

**CHANGE OF NAME**

**I,TANNIRU RAMESH (Old Name) , D.No-73-8-8/4, VENKATARAMAYYA NAGAR, SATTEMMA GUDI DAGGARA, RAJAHMUNDRY, EAST GODAVARI. change my name from TANNIRU RAMESH (OLD NAME) to THANNIRU RAMESH(NEW NAME) hence forth I am being called as THANNIRU RAMESH S/o.SUDHAKAR for all purpose.**

**CHANGE OF NAME**

**I, PRASANTHI TARLANA (Old Name) , D.No-17-1-0191, Komati veedhi, Palasa, Srikakulam. change my name from PRASANTHI TARLANA(OLD NAME) to PRASANTHI POTNURU(NEW NAME) hence forth I am being called as PRASANTHI POTNURU W/o. AVINASH KUMAR TARLANA for all purpose.**

**CHANGE OF NAME**

**I, VENIGALLA SUBRAHMANYESWARA RAO Son of VENIGALLA ADISESHAGIRI RAO,** working as Accountant in Private Organisation, Visakhapatnam District, shall henceforth be known As **VENIGALLA VENKATA SUBRAHMANYESWARA RAO,** Native of Visakhapatnam

**VENIGALLA VENKATA SUBRAHMANYESWARA RAO**

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ స్టడీ టూర్‌లో ఎంపి మాధవి

కొయ్యూరు : కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మంగుళూరు రిఫైనరీ, పెట్రో కెమికల్స్‌లో షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్ వారి ఆర్థిక స్థితిగతులపై ఉన్నత అధికారులతో జరిగిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ స్టడీ టూర్‌లో అరకు ఎంపి గొడ్డేటి మాధవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఉన్నత విద్యకు
# పదోతరగతి ఒక గొప్ప మలుపు




ములగాడ : (విజయభాను న్యూస్ ): ప్రకాష్ నగర్ ,మల్కాపురం జీ.వీ.ఎం.సీ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్టికెట్స్ ను విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు చేతులమీదుగా అందజేయడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూవిద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత విద్యకు పదోతరగతి ఒక గొప్ప మలుపు అని అన్నారు. గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న వారు ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ఎన్నో సేవలు అందిస్తున్నారని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని మంచి సమాజానికి నిర్మాణానికి దోహద పడాలి తెలియజేశారు.

ఈ కార్యక్రమములో...

స్కూల్ ప్రిన్సిపాల్, కాలేజ్ ప్రిన్సిపాల్ ,స్కూల్ సిబ్బంది,విద్యార్థులు వార్డ్ తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేశ్, చింతలపూడి సత్యన్నారాయణ, మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మిఠాయిలు పంపిణీ






పరవాడ: (విజయభాను న్యూస్) : వీఎంసి 79వ వార్డు యూత్ లీడర్ సుందరపు శ్రీను వాసురావు పెళ్ళిరోజు వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి. ము ందుగా నాయ కులు, కారకర్తలు, యూత్ సభ్యులు మరీయు కుటుంబ సభ్యుల నడుమ కేక్ కట్ చేసీ వారీ సతీమణికి తినీపించారు. అనంతరము స్కూల్ పిల్లలుకు స్వీట్స్ మరియు మిఠాయిలు పంచిపెట్టారు.

ఈసందర్భంగా సుందరపు శ్రీనివాస్ దంప తులుకు నాయ కులు, కార్య కర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెళ్ళిరోజు శుభా కాంక్షలు తెలియ పరీచారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లడుతూ సుందరపు శ్రీనువాస్ దంపతులు ఇటువంటి పెళ్ళిరోజు వేడుకులు మరీన్నీ జరీపికోవాలానీ అకాక్షించారు. అనంతరము మద్యహ్నాం పలువురు పేదలుకు అన్నం పరబ్రహ్మస్వరూపం: అనే నినాదంతో బోజనాలు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, వైసిపి కార్యకర్తలు సుందరపు శ్రీనువాస్ అభిమానులు తథితర్లు పాల్గోన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టిన
# ముత్తం శెట్టి శ్రీనివాసరావు కు శుభాకాంక్షలు



గాజువాక :(విజయభాను న్యూస్ ): విశాఖపట్నం వైస్సార్సీపీ నగర అధ్యక్షులుగా ఎన్నికైనా భీమిలి శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు వైస్సార్సీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్,72వ వార్డు వైస్సార్సీపీ ఇంచార్జ్ శిరట్ల వాసు ఉన్నారు.

## రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ విభాగం అధికార ప్రతినిధిగా
# నీలాపు జోగి నియామకం

గాజువాక (విజయభాను న్యూస్ ): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ విభాగం అధికార ప్రతినిథి గా నీలాపు జోగి నియమితులయ్యారు. పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు నియామక పత్రాన్ని అందజేశారని జోగి తెలియజేసారు. పారిశ్రా మిక ప్రాంతం జీవీఎంసీ 61వ వార్డ్ మల్కాపురం ప్రకాశ నగర్ ప్రాంతానికి చెందిన జోగి నియామకం పట్ల తెదేపా శ్రేణులు, అభిమానులు స్నేహితులు ఆయనకు శుభా కాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే గణబాబు నివాసంలో గణబాబును కలిసి కృతజ్ఞతలు తెలియజేసి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ పార్టీ పూర్వ వవైభవానికి ,దళిత సామాజిక సమస్యల పరిస్కారానికి ,అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని తెలిపారు . తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గణబాబుకు అధిష్టానానికి తెదేపా శ్రేణులకు కృతజ్ఞతలను నీలాపు జోగి తెలియజేసారు.



## రంజాన్ మాసం సందర్భంగా..
# నిరుపేద మహిళలకు..చీరల పంపిణీ చేసిన
## డాక్టర్ జహీర్ అహ్మద్ ..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా..ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, మక్సూద్ అహ్మద్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఏవీఎన్ కళాశాల ప్రాంతంలో ఉన్నపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం రంజాన్ మాసమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.. పేదలకు సాయం అందించడంలో.. ఎంతో సంతోషం ఉందని వ్యాఖ్యానించారు.. షఫీ ఉన్, సంజీద తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసులు నిర్బంధంలో యూటిఎఫ్ ఉపాధ్యాయులు



**యూటీఎఫ్ ఉపాధ్యాయులు హరికృష్ణ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో వెంట ఉన్న పోలీస్**

సబ్బవరం (విజయభాను న్యూస్) : సిపిఎస్ ను రద్దు చేయాలని యూ టి ఎఫ్ నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులు ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం వరకు హౌస్ అరెస్టులు చేసి ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల యూ టి ఎఫ్ నాయకులు ఎం.హరికృష్ణ తెలిపారు. తాను సోమవారం ఉదయం పాఠశాలకు విధులకు బస్సు లో వెళ్తుండగా తన వెంట పోలీసులు బస్సులో పాఠశాలకు కూడా ఎస్కార్ట్ గా వెంబడించారని ఆయన తెలిపారు.

# ఎస్సీపిసీఆర్ ఖ్యాతిని పెంచేలా కృషి చేయండి
## - జివిఎంసి కమిషనర్ లక్ష్మీశా



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ): ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ లో జీవీఎంసీ ఉద్యోగి గొండు సీతారాం కు మెంబర్ గా ప్రభుత్వం నియమించడం హర్షణీయమని జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీశా అన్నారు.

సోమవారం జీవిఎంసి ప్రధాన కార్యాలయంలో జీవిఎంసి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామనరావు తో కలసి సీతారాం కమీషనర్ ఛాంబర్ లో కలసి పుష్ప గుశ్చం అందించి అభినందనలు తెలిపారు,అనంతరం సీతారాంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమీషన్ లో సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం కల్పిం చడం సంస్థకు గర్వ కారణమని అన్నారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు ఎనలేని సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ప్రణాళికా యుతంగా నిర్మాణాత్మక పాత్ర వహించాలని సూచించారు.

అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యుడు గొండు సీతారాం మాట్లాడుతూ మాతృ సంస్థ జీవీఎంసీ నుండి తనను కీలక బాలల హక్కులు పరిరక్షణ కమీషన్ లో మెంబర్ గా నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఆనం దంగా ఉందని అన్నారు,చక్కని క్రియాశీలక పాత్రతో మహా విశాఖ నగర పాలక సంస్థ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మో హన్రెడ్డి కి,అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, జీవీఎంసీ కమీషనర్ లక్ష్మీ శా,జివిఎంసి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## అగ్నిప్రమాదం పై
# ఆరా తీసిన టీడీపీ నాయకులు

భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ పరిపాలన భవన్ లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంబవించింది. స్థానికులు అప్రమత్తమై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థాలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. అయితే ఈ ప్రమాదంలో లేబర్ ఆఫీస్ లో ఉన్న రికార్డులు, పుస్తకాలు, ఫర్నిచర్, సీలింగు, గదులు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్, ఒకటో వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు,గరే సదానంద,దండి వెంకటేష్,గిడితూరి శ్రీనివాస్, సరగడ నర్సింగ్ రావు, తమ్మిన ప్రకాష్ భీమవరపు ప్రకాష్, పందిరి నాని రెండో వార్డు వూళ్ళ దుర్గారావు,పల్ల అప్పలకొండ తది తరులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన విధానాన్ని, ప్రమాద నష్టాన్ని జూట్ మిల్లు సెక్యూరిటీ ని మరియు మేనేజ్మెంట్ ఎంప్లాయ్ రంగూరి రామ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడ కొన్ని వస్తువులును ఇటీవల కొందరు ఇళ్ళకు తరలిస్తున్నారు. అయితే రికార్డు రూమ్ కి దొంగతనం కోసం వచ్చారని వాళ్లే ఇలా పుస్తకాలను, పేపర్లను రికార్డులను తగులబెట్టారని సెక్యూరిటీ చెప్పారు. ప్రతి నిధి రామ్ కుమార్ రికార్డులకు సంబంధించి డేటా అంతా కంప్యూటర్ లో నిక్షిప్తం చేశామని, ప్రమాదం వల్ల కార్మికులకు ఇబ్బంది కలగదని చెప్పారు. ఈ సందర్భంగా పిట్టా సురేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన విధానాన్ని చూస్తూ ఉంటే ఈ ప్రమాదం ఉద్దేశపూర్వకంగా జరిగిందా అనే పలు అనుమానాలకు దారి తీస్తోందని అన్నారు.ఇంకా రెండు కేసులు కోర్టులో పెండింగ్ వున్నందున, కొంతమంది కి ఇంకా చెల్లింపులు కావాల్సి ఉందనీ చెప్పారు. వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబ మాట్లాడుతూ తరచూ దొంగతనాలు జరుగుతూ ఉన్నా యని తెలిసినా కూడా, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో ఉండటం రికార్డులను మాయం చేయ డానికే అయ్యుండొచ్చు. దానిలో దొంగ తనాలకు నిర్లిప్తత ఎందుకు వహించింది జరిగే దొంగతనాల్లో ఎవరి పాత్ర ఎంత ఉంది అని అనుమానం వ్యక్తం చేశారు.

**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.No.699 OF 2019**

Between :
**Sri Vankara Valam Kanya Rao** **...Plaintiff**
And:
**1. Smt. Pulipati Raji@ S.Raji**
**2. Sri Pulipati Vikas**
**(the second defendant being minor represented by his natural guardian i.e. mother, who is the first defendant herein)**
To **...Defendants**

**Second Defendant:**
**Sri Pulipati Vikas**
S/o.late P.Francis
C/o.Smt.Pulipati Raji@ S.Raji
Gajapathinagaram Village
Vizianagaram District-535270.

**NOTICE**

Please take notice that the above O.S.No.699 of 2019 filed by the plaintiff against first and second defendants on the file of I Additional Junior Civil Judge at Visakhapatnam. The Suit O.S.No.699 of 2019 is stands posted to **05-05-2022** for your appearance before the above said Hon'ble Court at **10.30 A.M.,** failing which, the matter will be decided exparte in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

VISAKHAPATNAM
DATE:20-04-2022

**N.H.AKBAR**
**Advocate**
**# 50-23-9,T.P.T.Colony**
**Seethammadhara, VSP-13**
**Mobile No.9440073219**



# మంత్రి విడుదల రజనీని కలిసిన అడ్డూరి

పరవాడ : అంధ్రప్రదేశ్ రాష్ట్ర అరోగ్యశాఖ మంత్రివర్యులు మరియు వైజాగ్ ఇంచార్జి మంత్రివర్యులు విడుదల రజినీ సోమవారం సబ్బవరం మండలం పైడివాడ అగ్రహంలోని గల లేఅవుట్లు పరిశీలకై విచ్చేసారు. ఈమెను పరవాడ మండలము తాణాం గ్రామానికి చెందిన వాస్తువ్యులు విశాఖజిల్లా రజక సంఘం కోశాదికారి అడ్డూరి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము విశాఖ జిల్లాలో గల రజక సంఘం సమస్యలును అమెకు వివరించారు. రజకసంఘం సమస్యలును త్వరతగతంగా పరిష్కరిస్తామనీ మంత్రి విడుదల రజినీ హమీ ఇచ్చారు అని ఈసందర్భంగా విశాఖజిల్లా రజక సంఘం కోశాదికారి అడ్డూరు శ్రీనువాసురావు తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## సమరం నుంచి స్వాతంత్ర్యానికి

భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాం- తొలి శంఖారావం అప్పుడే విన్పించింది. భారత స్వాతంత్ర్యమహోద్యమానికి పదునుపెట్టిన సత్యాగ్రహ సమర శంఖారావాన్ని గాంధీజీ మొదట దక్షిణాఫ్రికాలో వినిపించారు.గాంధీజీ 'సత్యాగ్రహం' పదానికి, ఆ అభేద్య అస్త్రానికి నూటా పదేండ్ల కిందట దక్షిణాఫ్రికాలోనే శ్రీకారం జరుపడం చరిత్రాత్మక విశేషం.

ఈ విశేషాల సంస్మరణ సముచిత రీతిలో ప్రత్యేక సంచికల ప్రచురణతో జరగాలన్న ఆలోచన వచ్చిం ది. అదే సందర్భాన, ఆరేడేండ్ల కిందట, నేను 'సమరం నుంచి స్వాతంత్ర్యానికి' పుస్తకం రాసి ప్రచురించాను. ప్రత్యేక సంచికల ప్రచురణకు సహకారం అర్థిస్తూ అప్పటి జనగామ శాసనసభ్యుడు కాసాని నారాయణ ప్రోత్సాహంతో కొందరు పెద్దల వద్దకు వెళ్లాం. అప్పుడు చాలా కీలకమైన పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఉన్నతాధికారి 'సారీ, నాకు హైదరాబాద్ గురించి, హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం గురించి ఏమీ తెలియదు' అన్నాడు. నేను, హైదరాబాద్ సాయుధ పోరాటంలో ఉరిశిక్ష పొందిన మాజీ కామ్రేడ్ నారాయణ ఆశ్చర్యపడ్డాం. ఆ రోజుల్లోనే మరో ఆశ్చర్యకరమైన వార్త ప్రచారంలోకి వచ్చింది. కొంతకాలం జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన అటల్ బిహారీ వాజపేయి (తర్వాత మూడు పర్యాయాలు ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకారం జరిపారు) భారత పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ మన ఒక ఐఏఎస్ ఉన్నతాధికారికి స్వామి వివేకానందుని గురించి తెలియదని చెప్పి ఆశ్చర్యం కలిగించారు.

అనేక విజ్ఞాన శాస్త్రాలు, విషయాలు అపార పరిశోధనలతో విస్తరించిన ఈ ఆధునిక యుగంలో ఎవరూ సర్వజ్ఞులు కాలేరు. సర్వజ్ఞత సాధించడానికి వినయపూర్వకంగా ప్రయత్నించినవారు, నిరంతరంగా శ్రమించినవారు కొందరు లేకపోలేదు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రముఖ నాయకుడు, స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని (పదిహేడేండ్లు ఆయన ప్రధాని:1946-64) జవహర్‌లాల్ నెహ్రూ పదకొండు సంవత్సరాల జైలు జీవితంలో మూడు చారిత్రక ఉద్గ్రంథాలు రచించారు. గ్రంథాలయాలు, రిఫరెన్సు గ్రంథాలు ఏవీ అందుబాటులో లేకుండానే, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, రంజన్ పండిట్ వంటి మహా మేధావుల, విజ్ఞాన ఖనుల పాండిత్య ప్రకర్ష మీద ఆధారపడుతూ ఆయన ఈ మూడు గ్రంథాలు రాసారు. ఈ మూడు ఉద్గ్రంథాలు నెహ్రూ సర్వజ్ఞతకు అక్షర ప్రతీకలు కావడం విశేషం. స్వాతంత్ర్య పోరాటాలతో పాటు అక్షర కృషికి కూడా అంకితమైన గాంధీజీ, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, చక్రవర్తి రాజగోపాలచారి వంటి మహా మేధావుల సహకారం కూడా అప్పుడప్పుడు జవహర్‌లాల్ నెహ్రూకు కారాగారాలలో లభిస్తుండేది.

మొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రాజర్షిగా ప్రసిద్ధి పొందారు. మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త. ఆయన కూడా సారస్వత రంగంలో జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత స్థానాన్ని ఎప్పుడూ గుర్తించేవాడు. కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపన జరిగినప్పుడు మొట్టమొదటి అధ్యక్షుడు జవహర్‌లాల్ అయితే బాగుంటుందని గట్టిగా చెప్పినవాడు సర్వేపల్లి రాధాకృష్ణ. తొమ్మిదవ ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచ ప్రఖ్యాత మేధావి, ఆర్థిక సంస్కర్త. భారత స్వాతంత్ర్య ఉద్యమ సారథి గాంధీజీ, ఆయనకు ప్రేరణ కల్గించిన వివేకానందస్వామి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరులూది ప్రాణం పోసిన బాలగంగాధర తిలక్, గోపాల కృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ, సరోజనీనాయుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అరవింద ఘోష్, వల్లభ్‌భాయ్ పటేల్, అంబేద్కర్, మదన్‌మోహన్ మాలవీయ, ఉరిశిక్ష తప్పదని తెలిసిన తర్వాత గూడ జైలు డైరీ రాసి తన విశ్వాసాలను వివరించిన భగత్‌సింగ్ వంటి త్యాగధనులు తరతరాలకు స్మరణీయులు. 1757 నుంచి (అవిభక్త బెంగాల్ ఆక్రమణకు ప్లాసీ యుద్ధం నుంచి) 1946 నావికా తిరుగుబాటు సహా దాదాపు రెండు వందల సంవత్సరాల భారత స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది యోధులు స్వాతంత్ర్య పిపాసతో కావించిన త్యాగాలను స్మరించవలసిన సమయం ఇది. ప్రామాణిక స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను రూపొందించవలసిన తరుణం ఇది. స్వా తంత్ర్య ఉద్యమ చరిత్రను విస్మరించడానికి వీల్లేదు. ఇటీవల అస్సాంలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రాచీన అస్సాం చరిత్రలోని ఒక రాజును నిన్న మొన్నటి అస్సాం స్వాతంత్ర్య పోరాట యోధుడిగా ప్రస్తావించారట.



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.యన్.రాజు తనయుడు(ర్యాంప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు)రవి వర్మ , వీల్ చైర్ తో (కారు ప్రయణం) భారతదేశం అంతటా 100 రోజుల పాటు 24000 కిలోమీటర్లు రోడ్డు ప్రయాణం చేయ తలపెట్టిన కార్యక్రమం సోమవారం ఉదయం బీచ్ రోడ్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతీతులుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ ,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు , మాజీ స్మార్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జి.వి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,14వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు మరియు పలువురు నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రిగా బాద్యతలు స్వీకరించి మొదటిసారిగా విశాఖపట్నం ఇచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి మరియు వైద్యవిద్య, కుటుంబసంక్షేమ శాఖామంత్రి విడదల రజినీ ని సర్క్యూట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన వీకే పీసీపీఐఆర్ యు డి ఏ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు దంపతులు.



**విశాఖపట్నం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు విడదల రజినీ ని సర్క్యూట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, విశాఖ స్మార్ట్ సిటీ మాజీ అధ్యక్షుడు గన్నమని వెంకటేశ్వర రావు(జీవీ).**

## కవి సమయం

### కన్న ఋణం-పరమ భాగ్యం

ప్రపంచమంటే... పూజ్యమం
పదిలం, పదిలం, పదిలం
ప్రపంచ మంటే... జీవులు
పదిలం, పదిలం, పదిలం.
బిడ్డ కలిగితే... సెగను కాపుతు
ఉగ్గును కుడిపి... ముద్దులొలుకుతు
చనుబాలును పెట్టి... బుజ్జి నెరుముతు
లాలల పాడి... బొద్దుగ ముద్దు.
కానుపు యిచ్చే తల్లి...
కాసిన ఋణమే ప్రేమ
తల్లి, తండ్రి ప్రేమ...
ఇంత పెంచితే...? ఎంతవరకు బంధం
అంతవారికి... ఎంతవరకు సొంతం
ముసలితనముకూ... చెయ్యూత లేనిదారి
దాతలు పెట్టే... నీడ పట్టుమాది.
కడసారి చూపుకు... కన్నబిడ్డలేరి
ఋణము తీర్చుకున్న... మోసునోళ్ళు వేరె
ప్రపంచమంతా... ఏమి యీలాగుందా?
కొంతవరకు మాత్రమే... ఔనంటుందా?
మరి, కొంతమట్టుగా... కాదంటుందా?
మనసు మరుపులేక రక్తసొరుసుమాది
కన్నవారి సేవే - పరమ భాగ్యమంది
ఎంతమట్టుగా - పుణ్యమంటుంది?
సమాజమా... ఇలా... అలా....గుంది.

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి : ఏకాదశి రా.2.25; శతభిషం సా.6.47; రా.వ.10.04ల 2.38.

మంగళవారం 26-04 -2022

a **మేషం** : ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. c **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** : అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. స్త్రీలకు పరిచయాలు, వ్యాప కాలు అధికమవుతాయి. f **కన్య** : నిరుద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బంది లెదుర్కొంటారు. g **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహ కరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సా హం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగు తాయి. j **మకరం** : మనసులో భయాందోళనలూ అను మానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి.

## కొమురెల్లి మల్లన్నకు..కోటి దండాలు!




నడుముకు గజ్జెలు, తలపై బోనం, చేతిలో వీరగల్లు... పరమ శివుడే అణువణువూ నిండిపోయిన పారవశ్యంతో వూగిపోయే శివసత్తుల సందడి...ముగ్గుపట్నం వేసి, ముడుపులు చెల్లించి కోర్కెలు తీర్చమంటూ చేతులు జోడించే శివభక్తుల కోలాహలం...మార్గశిరం మొదలు ఫాల్గుణ మాసం దాకా... మూడు నెలల మహాజాతరకు వరంగల్ జిల్లాలోని కొమురవెల్లి ముస్తాబైంది.వరంగల్ జిల్లా చేర్యాల మండలంలో వెలసిన కొమురవెల్లి మల్లికార్జునుడు కొమురెల్లి మల్లన్నగా సుప్రసిద్ధుడు. ఒక్క తెలంగాణకే కాదు ఇటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర అటు కర్ణాటక, ఒడిషా రాష్ట్రాల ప్రజలకూ కొంగుబంగారమై అలరారు తున్నాడు. మార్గశిర మాసపు మొదటి ఆదివారం నుంచి దక్షిణభారత దేశంలోనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన కొమురవెల్లి జాతర ఆరంభమౌతుంది. ఆ మాసపు చివరి ఆదివారం (జనవరి 3) మల్లికార్జునుడి కళ్యాణం మహా వైభవంగా జరుపుతారు. వేలకొద్దీ భక్తులు ఆ రోజు స్వామివారిని దర్శించుకుంటారు. గతేడాది తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున స్వామి వార్లకు పట్టుబట్టలు సమర్పించడంతో వేడుక మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

### అది కుమారవెలి

కొమురవెల్లి గ్రామాన్ని ఒకప్పుడు కుమారవెల్లిగా పిలిచేవారట. ఆ పేరు రాను రానూ కొమురవెల్లిగా మారిందని స్థానికులు చెబుతారు. ఈ ఆలయం దాదాపు 600 సంవత్సరాలకు పూర్వం నుంచే ఉంది. పాతికేళ్ల క్రితం ఆలయ సమీపంలో మొఘల్ చక్రవర్తి హుమయూన్ కాలంలోని నాణేలు దొరికాయి. దీన్ని బట్టి హుమయూన్ కాలం కంటే ముందు నుంచే ఈ ఆలయం ప్రసిద్ధమన్న విషయం తెలుస్తోంది. ఈ ఆలయాన్ని ఏ రాజులూ నిర్మించలేదనీ, అక్కడ ధ్వజ స్తంభం, రాజ శాసనాలూ లేక పోవడమే స్వామి ఇక్కడ స్వయంగా వెలిశాడనటానికి నిదర్శనాలనీ పూజారులు చెబుతారు. ఖండోబా ఆలయ పూజారికి స్వామి కలలో కనిపించి కొమురవెల్లిలోని పర్వత గుహలో వెలిశానని చెప్పడంతో, ఆ పూజారి ఇక్కడికి వచ్చాడనీ, అక్కడ నిజంగానే శివలింగం ఉండటంతో పూజలు చేయడం మొదలు పెట్టాడనీ కథనం. కొన్నాళ్లకు ఆ శివలింగంపై పుట్ట పెరిగిందనీ, ఆ పుట్ట మట్టితోనే ఖండోబా స్వామి రూపంలోని విగ్రహాన్ని తయారు చేశారనీ ఆలయ అర్చకులు చెబుతారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా స్వామివారి పాదాల దగ్గర ముగ్గురు రాక్షసుల తలలుంటాయి. శివుడికి గంగా, పార్వతుల్లా ఇక్కడి స్వామికి బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ అనే ఇద్దరు భార్యలున్నారు.

మార్గశిర మాసపు చివరి ఆదివారం జరిగే కల్యాణం ఓ ప్రత్యేక ఘట్టం. భక్తసందోహం నడుమ అచ్చంగా మనుషుల పెళ్లి జరిగినట్టే శివకల్యాణమూ జరుగుతుంది. ఇక్కడ స్వామి వారి కల్యాణం చేసే అర్చకులు రెండు వంశాలకు చెందిన వారున్నారు. మహదేవుని వంశంవారు అమ్మవార్ల తరపున కన్యాదానం చేయగా, పడిగన్న వంశంవారు స్వామి తరపు వారిగా ఉండి కల్యాణ క్రతువును సందడిగా నిర్వహిస్తారు.



**ప్రత్యేకతలు...**

ఇక్కడి ఒళ్లు బండమీద చేతులు ఆన్చి మొక్కుకుంటే మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతారు. చుక్కలాది పర్వతం సూర్మాను గుండుగా పిలిచే రెండు పెద్ద రాళ్లను ఎక్కడం శుభప్రదంగా భావిస్తారు. ఆలయానికి సమీపంలో ఆంజనేయ, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కొండపోచమ్మ దేవాలయాలున్నాయి. దేవాలయ ప్రాంగణంలో ఉండే గంగరేణి చెట్టునూ భక్తితో పూజిస్తారు.

## హిందూస్తాన్ షిప్ యార్డును
# పార్లమెంట్ కమిటీ సందర్శన



గాజువాక : (విజయభాను న్యూస్): కేంద్ర కార్మిక ,ఉపాధి మంత్రి (స్వతంత్ర శాఖ )సంతోష్ కుమార్ గంగ్వార్ నాయకత్వాన పార్లమెంట్ కమిటీ సోమవారం మధ్యాహ్నం హిందూస్తాన్ షిప్ యార్డును సందర్శించారు.వీరికి గుర్తింపు యూనియన్ వై ఎస్ ఆర్ టి యు ఘనంగా స్వాగతం తెలుపుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. యార్డులో ప్రధానంగా ఉన్న సమస్య ఎల్ అండ్ ఎం సీరీస్ రెగ్యులర్ విషయం, యార్డుకు తగినన్ని ఆర్డర్లు ఇవ్వాలని, క్రేన్ ఆక్సిడెంట్ ప్రమాదం లో చనిపోయిన సత్తిరాజు కుటుంబ సభ్యులలో ఒకరికి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని, ఓ ఎన్ జి సి నుంచి రావలసిన 65 కోట్ల బకాయిలు చెల్లించాలని, యార్డులో ఇతర సమస్య లు ప్రస్థావించడం జరిగింది.

పై విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి కమిటీ తరపున రక్షణ శాఖకు ఇచ్చే నివేదికలో తప్పకుండ పొందు పరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందని యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

కార్మిక మంత్రిని కలిసినవారిలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్య దర్శి రమణమూర్తి, అధ్యక్షులు చంటిబాబు, గౌరవ అధ్యక్షులు రమణ మూర్తి, డిప్యూటీ కార్యదర్శి వంకాయల గోవిందు ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## టోకురు పంచాయతీ సర్పంచ్ గా
# కిల్లో మోస్య తిరిగి బాధ్యత స్వీకరణ



అనంతగిరి (విజయబాబు న్యూస్ : డిసెంబర్ 1న టోకురు పంచాయతీ భగ్మరవలస గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ లో హత్య కేసులో క్రైమ్ నెంబర్ 99/2021 నిందితుడు గా రిమాండ్ కి వెళ్ళి 15 రోజులు దాటింది. పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం తాత్కాలిక సర్పంచ్ గా ఉప సర్పంచ్ గెమ్మెల నర్స న్న కి జిల్లా పంచాయతీ అధికారి బాధ్యత అప్పజెప్పారు టోకురు పంచాయతీ సర్పంచ్ కిల్లో మోస్య బెయిల్ పై తేదీ 29 03 2022న విడుదల అయి గ్రామానికి తిరిగి వచ్చినందున సర్పంచ్ కిల్లో మోస్య కు చెక్ పవర్ ఇవ్వాలని పాడేరు డివిజన్ పంచాయతీ అధికారి ప్రతిపాదన చేశారు స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి కిల్లో మోస్య కు చెక్ పవర్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చెయడం తో సోమవారం తిరిగి టోకురు పంచాయతీ సర్పంచ్ గా కిల్లో మోస్య తిరిగి బాధ్యత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ టోకురు పంచాయతీ కి అని విదములుగా అభివృద్ధి చెందడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు సర్పంచ్ గా కిల్లో మోస్య తిరిగి బాధ్యత స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి, టీ, లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు సారా రత్నకుమారి ఉప సర్పంచ్ గెమ్మెల నర్చన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను గ్రామ పెద్దలు సమర్ది దొన్ను నరాజీ దొన్ను రాజ్కుమార్ సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న భీమరాజు స్వామి వార్డు సభ్యులు కిల్లో సుజాత కొర్రా పార్వతి శిరగం ప్రసాద్ సమర్ది రామ్మూర్తి సమర్ది కళిమ గిరిజన సంఘం నాయకులు నాగులు సుబ్బారావు, రవిచంద్ర, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని కళ్యాణోత్సవాలు ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం

## - సమావేశం లో పాల్గొన్నరోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
## - ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్







అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మే నెల 11 నుంచి 17వ తేదీ వరకు జరగబోయే శ్రీ స్వామివారి కళ్యాణోత్సవాలు ఏర్పాట్లు పై వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి దాడిశెట్టి.రాజా,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,దేవస్థానం కార్యనిర్వ హణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు, పెద్దాపురం డిఎప్పీ శ్రీనివాసరావు,సిఐ.కిషోర్ బాబు,స్థానిక ఎస్సై శోభన్ కుమార్,ఆర్.డీ.వో,దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి.రాజా,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ చేతులు మీదుగా శ్రీ స్వామివారి కళ్యాణోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఈవో త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్ లు మాట్లాడుతూ కళ్యాణోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# మాజీ మంత్రి అయ్యనకు సన్మానం

## మోదకొండమ్మ తల్లి అశిస్సులు ప్రజలందరి మీద ఉండాలి : మాజీ మంత్రి అయ్యన పాత్రుడు



అల్లూరిజిల్లా. (విజయభాను) పాడేరు : మండలంలో మాజీ మంత్రి అయ్యన పాత్రుడు టీడీపీ సీనియర్ నాయకులు జిసిసి మాజీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు గారి కుమారుడు వివాహ శుభ కార్యానికి పాల్గోవటానికి వచ్చిన మాజీ మంత్రి అయ్యన పాత్రుడు గారికి అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అరకు,పాడేరు నియోజక వర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి అయ్యన పాత్రుడు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోద కొండమ్మ తల్లినీ దర్శించు కోవడం చాలా ఆనందంగా ఉందని ఎల్లపుడూ ప్రజల మీద ఉండాలని మాజీ మంత్రి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం హుకుంపేట మండలం అడ్డుమండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు కుమారుడి వివాహ వేడుక మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మాజీ మంత్రి వెంట మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్,మాజీ ఎస్సీ ఎస్టీ అబ్రహాం,అరకు పార్లమెంట్ కోశధికారి వంతల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,మాజీ జిసిసి ఎంవీవీ ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కొత్తగుల్లి సుబ్బారావు,టీడిపి సీనియర్ నాయకులు సళ్ళంగి లక్ష్మణ రావు,సళ్లంగి జ్ఞానేశ్వరి, బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి,పుసర్ల గోపి,సర్పంచులు,కొట్టగులి ఉషా రాణి,బాకూరు వెంకటరమణ రాజు,పాంగి పాండురంగ స్వామి మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు,సూర్యకాంతం,మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలాసి శశి భూషణ్ నాయుడు, మాజీ సర్పంచులు కొర్ర వాసుదేవ రావు,పల్టసింగి కామేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సాగర సత్యవతి టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీలు మరియు అర్టీసీ చార్జీలు
# తగ్గించాలని డిమాండ్ చేస్తూ బాదుడే...బాదుడు....

భీమునిపట్నం: మాజీ మంత్రి విశాఖ జిల్లా ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు గంటా శ్రీనివాస ఆదేశాలు మేరకు నియోజకవర్గ ఇంచార్జి చిక్కాల విజయ్ బాబు అధ్వర్యంలో 25వ వార్డులో పెంచిన విద్యుత్ చార్జీలు మరియు అర్టీసీ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బాదుడే... బాదుడు.. కార్యక్రమం నిర్వహించారు. కాగడాలు మరియు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవి కుమార్, వివిధ ప్రతిభావంతులు అధ్యక్షులు ఇస్సారపు వాసు, పెద్దాడ రమణ, ఇస్సారపు వెంకట లక్ష్మీ, కోనేటి సురేష్, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల బాలకృష్ణ, జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, జిల్లా తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గొలగాని సౌజన్య, లక్ష్మీ లావణ్య, యాగాటి ఆదిలక్ష్మి, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి అప్పలనర్సమ్మ, 14వ వార్డు ప్రెసిడెంట్ పి వి వసంతరావు, సెక్రటరీ రమణ గొంప ధర్మారావు, జిల్లా పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు ముక్కా శివ, 43వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, 45వ వార్డు, శెట్టి మోహన్ దాస్, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కళ్ళ పైడికొండ, జోష్, 47వ వార్డు ప్రెసిడెంట్ మొర్తా రాజారావు, చెంగల శ్రీను, నూకరాజు, మరియు మహిళలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన అరకు ఎంపీ మాధవి




కొయ్యూరు : కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. పాకలపాడు వర్సెస్ జికెవీది మండలం మాడెం మధ్య కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తొలుత టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ అరకు ఎంపి గొట్టెటి మాధవి ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో మాడెం జట్టు మొదటి విజేతలుగా నిలిచారు. పాకలపాడు జట్టు రెండో స్థానంలో నిలిచారు. విజేతలకు కప్ మెడల్స్, లక్ష రూపాయలు క్యాష్ ప్రైజ్ అందజేసారు. రెండో స్థానంలో నిలిచిన జట్టుకి రూ.50వేల క్యాష్ ప్రైజ్ అందజేసారు. ఈ సందర్భబగా ఎంపి గొడ్డేటి మాధవి మాట్లాడుతూ నేటి యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని, ఇలాగే అందరూ ఏదో ఒక అవుట్ డోర్ గేమ్స్‌లో పాల్గంటూ ఉండాలన్నారు. నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ మాట్లాడుతూ కేవలం యువతను మరింత ఉత్తేజపరచడం కొరకు వారికి క్రీడల పట్ల శ్రద్ధ కలిగించడం కొరకు మాత్రమే, ఈ మెగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు.

ఈదేవిధంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ 2 మేలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అరకు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి గొడ్డేటి మాధవికి, డాక్టర్ పాల్ ఇంజనీరింగ్ కాలేజెస్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మికి టోర్నమెంట్ విజయ వంతంగా ముగించడానికి సహకరించిన ఫౌండేషన్ సభ్యులకు గ్రామస్తులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిఐ స్వామినాయుడు, కొయ్యూర ఎస్సై దాసరి నాగేంద్ర, ఎంపిటిపి లోకుల సోమాగాంధీ, సర్పంచ్ కిముడు సత్యనారాయణ, చింతపల్లి వైసిపి అధ్యక్షులు మోరి రవి, గొడ్డేటి మహేష్ పాల్గొన్నారు.

# సున్నా వడ్డీ పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు
## 12 లక్షల 16 వేల నలభై ఆరురూపాయల చెక్కు అందజేత








అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.జి.కే వీధిలో గౌరవ పాడేరు ఎమ్మెల్యే క్రొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు 12 లక్షల 16 వేల నలభై ఆరు రూపా యల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిమాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారుమహిళా పక్షపాతిగా మహిళ పక్షాన నిలబడుతూ అనేక సంక్షేమ పథకాలు మహి ళల పేరున అమ లు చేస్తున్నారు. గత టి.డి.పి ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ రాజకీయ మీటింగులకు పిలుచుకునేవారు. కానీ జగన్ మోహన్ రెడ్డి గారు మహిళా సంక్షేమం కోసం మహిళా సాధికారత కోసంతన పాదయాత్రలో అక్క చెల్లెమ్మల కష్టం చూసి, ఇచ్చిన హామీ నెరవేరుస్తూ డ్వాక్రా మహిళలకు ఆసరా ద్వారా రుణాలు మాఫీ చేయడం, వైయస్‌ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు అందించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు అని అన్నారు. మహిళలందరూ కృతజ్ఞతగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో

జీకేవీధి ఎంపీపీ శ్రీమతి బోయిన కుమారి గారు, వైస్ ఎంపీపీలు ఆనంద్ గారు, దేముడు గారు, డైరెక్టర్ శ్రీమతి చిటికెల సత్యవతి గారు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గారు, జీకే వీధి సర్పంచ్ సుభద్ర గారు, జి.కే వీధి ఎమ్.పి.టి.సిలు రాజేశ్వరి గారు, రాజులమ్మ గారు, నాగమణి గారు, ఇతర ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలో మలేరియాపై అవగాహన




ములగాడ (విజయభాను న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సోమవారం కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంస్థ పర్యవేక్షణలో కోరమాండల్ ముస్లిం బరియల్ గ్రౌండ్ ప్రక్కన నిర్వహిస్తున్న ఆసుపత్రి వద్ద మలేరియాపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కోరమాండల్ ప్రధాన వైద్యాధికారి హేమంత్ పాల్గొని మలేరియా వ్యాధి ఏ విధంగా సోకుతుంది, ఏ దోమకాటు వలన మలేరియా వ్యాధి సంభవిస్తుంది, వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జీవీఎంసీ మల్కాపురం మలేరియా విభాగం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా వంటి వ్యాధుల కారక దోమలు ఎలా, ఏఏ ప్రదేశాలలో వృద్ధి చెందుతాయో ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ శ్యామన్, రాజీవ్, డాక్టర్ శ్రావణ సంధ్య తదితరులతో పాటు జీవీఎంసీ మల్కాపురం ఏరియా మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, సూపర్ వైజర్లు డి శ్రీనివాసరావు, ఎంపీ కృపామణి, ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలు రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాధం




మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నూనెల ధరలు భారీగా రోజుకు రోజుకు పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కరెంట్, ఆర్టీసీ చార్జీలు, చెత్త పన్ను, మురుగునిటీ పన్నుతో పాటు ఆస్థి విలువ ఆధారంగా ఇంటి పన్నులు పెంచడం వంటి చర్యలు వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కొత్తపల్లి లోకనాధం స్పష్టం చేశారు. సోమవారం పితాపురం కాలనీ సచివాలయం వద్ద సీపీఎం, సీపీఐ నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు పి. మణి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి. కృష్ణా రావు, సిపిఐ నగర సమితి సభ్యులు పడాల గోవింద్ మాట్లాడారు.

ఈ సందర్బంగా లోకనాధం మాట్లాడుతూ పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నులు పెంచి 2021-22లో రూ. 4లక్షలకోట్ల ఆదాయాన్ని ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదన్నారు. ప్రజలపై భారాలు తగ్గించడానికి సెస్, సర్ చార్జీలను తక్షణమే రద్దు చేసి, ఎక్సైజ్ సుంకాలు తగ్గించి ప్రజలకు ఊరట కలిగించాలని వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. నేడు పెట్రోల్ లీటర్ ధర రూ.121/-లు, డీజిల్ ధర రూ.106/- లకు పెరిగింది. వంటనూనెలైన పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్ ధరలు పెరిగి మంటపెట్టకుండానే నూనెలు సలసల కాగుతున్నాయి. వంటనూనెలపై 30% పైగా దిగుమతి సుంకాలు వేసి కేంద్ర ప్రభుత్వం ఖజానాను నింపుకుంటున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర సరుకులైన

పప్పుదినుసులు, కాయగూరల ధరలు విపరీతంగా పెరిగాయి. ఎల్.పి.జి వంటగ్యాస్ రూ.1030/-లకి పెరిగింది. ఒక ప్రక్క

ఆదాయాలు లేక ధరలు పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రజలపై వివిధ రూపాల్లో పన్నుల భారాన్ని మోపుతున్నది. విద్యుత్ చార్జీలు పెంచి రూ.4300 కోట్ల భారాన్ని మోపింది. ఇంటి పన్నులు పెంచింది. చెత్తపై పన్ను వేసింది. డీజిల్ ధరలు పెరిగాయనే సాకుతో ఆర్టీసీ బస్సు చార్జీలు కి.మీ.కు 10పైసలు నుండి 15 పైసలు వరకు పెంచి రూ.1500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారు, చెత్తపన్ను కట్టకపోతే పెన్షన్ ఆపేస్తామని బెదిరిస్తున్నారు. కిలో రూపాయి బియ్యం పథకాన్ని ఎత్తివేసి నగదు బదిలీ పథకాన్ని ప్రవేశ పెట్టే ఆలోచన విరమించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పన్నుల భారాలను, ధరలు భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్షపార్టీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాయి.

# టీడీపీ మెంబర్షిప్ కార్యకర్తలకు భీమా ఇవ్వడం అభినందనీయం

## - కార్యకర్తలకు అండదండగా ఉన్న పార్టీ టిడిపి
## - విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ పార్లమెంటరీ పరిధిలోగల అన్ని అనుబంధ కమిటీలు మరియు నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమావేశం విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగినది.

ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ మెంబర్షిప్ ద్వారా అనేక మంది పేదవారికి మరియు భీమ ఇవ్వడం జరిగినది.మెంబర్షిప్ కార్యకర్తలకు ఒక అండ అని, కొత్త నాయకత్వాన్ని తీసుకురావాలని తద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం వస్తుందని అన్నారు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి , రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ కార్పొరేటర్ నొల్లి నూకరత్నం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు వంశ్రాసి అప్పలరాజు,పోతన్న రెడ్డి, మొహమ్మద్ రఫీ, బొట్ట వెంకటరమణ, రాయవరపు చంద్రశేఖర్, పయిల ముత్యాల నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు తాతాజీ ప్రధాన కార్యదర్శి పెంటి రాజు, మహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి ప్రధాన కార్యదర్శి సత్య, టి ఎన్ టి యు సి అధ్యక్షుడు విల్లా రామ్ మోహన్ కుమార్ ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు, ఏస్సీ సెల్ అధ్యక్షుడు బుడుమూరి గోవింద్,బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఊరుకుటి డేవిడ్, రైతు అధ్యక్షులు తిక్కన దేవుడు, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు మొల్లేటి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి దువ్వి కాళీ ప్రసాద్, చేనేత విభాగం అధ్యక్షుడు వానపల్లి సత్య, లీగల్ సెల్ అధ్యక్షుడు కందుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి పతివాడ వెంకట గిరిధర్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు %ణతీ%. సురేష్ సోమయాజులు దివ్యాంగుల అధ్యక్షుడు ఈసారపు వాసు, ప్రధాన కార్యదర్శి సీరం త్రినాధ్ రావు, సకెళ్ళ రతన్ కాంత్ మరియు వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు హాజరయ్యారు.

# సీఎంఆర్ సంస్థల సేవలు అభినందనీయం

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :- జివిఎంసికి అందిస్తున్న సీఎంఆర్ సంస్థల సేవలు అభినందనీయమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ జివిఎంసి కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని పబ్లిక్ కమ్యూనిటీ టాయిలెట్ పై 300 పైగా గ్లో సైన్డ్ టాయిలెట్ బోర్డులను 13 లక్షల రూపాయల వ్యయంతో అమర్చినందుకు సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణను కమిషనర్ అభినందిం చారు. సామాజిక బాధ్యతతో మరింత ముందుకు వచ్చి సీఎంఆర్ సంస్థ చేస్తున్న సేవలను ల కమిషనర్ కొనియాడారు. నగరంలో పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టుటకు ప్రత్యామ్నాయంగా గుడ్డ లేదా నార సంచులను ప్రజల వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆ దిశగా సీఎంఆర్ సంస్థలు కూడా కొన్ని క్లాత్ బ్యాగ్లను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేయాలని మావూరి వెంకటరమణను కమిషనర్ కోరారు. అనంతరం సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ప్రారంభం నుండి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ గా స్వచ్ఛ సర్వేక్షణ్ కి సీఎంఆర్ సంస్థ తరపున ప్రతి ఏటా సామాజిక బాధ్యతతో కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులు వాడేటట్లు గా మా సంస్థ తరపున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇకపై కూడా సామాజిక సేవలను కొనసాగిస్తామని కమిషనర్ కు సీఎంఆర్ అధినేత తెలిపారు. ఈ సందర్భంగా సీఎంఆర్ సంస్థ ల తరపున వినియోగిస్తున్న క్లాత్ బ్యాగ్ లను కమిషనర్ కు ఆయన చూపించారు.






# జివిఎంసి పనులు వేగవంతం చేయండి

## గుత్తేదారుల తో మేయర్, కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతం చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులను కోరారు. సోమవారం ఆమె జివిఎంసి పాత సమావేశ మందిరంలో కమిషనర్ జి. లక్ష్మీశ ప్రధాని ఇంజనీరు పి. రవికృష్ణ రాజు, జివిఎంసి గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖను అభివృద్ధిపథంలో నిలపడానికి గుత్తేదారులు భాగస్వామ్యం ముఖ్యమని, కావున గుత్తేదారులందరూ త్వరితగతిన టెండర్లో పాల్గొని పనులు ప్రారంభించాలని కోరారు. గుత్తేదారులు అసోసియేషన్ సభ్యులు అందరూ ఎస్సీ, ఎస్పీ గ్రాంట్ల పనులు, ఎస్.డి.ఎఫ్ గ్రాంట్ల పనులు పూర్తి చేసి దాదాపు 36 నెలలు అయింది, ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని బిల్లులు చెల్లించక పోవడం వలన మేము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. ఎస్ఎస్ఆర్ రేట్ల పైన, బిల్లుల సీనియార్టీ పైన, ఎం. బుక్కులు రాయడం లేట్ అయినందున ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా వాటిపై దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చలానాలకు బదులు బ్యాంకు గ్యారెంటీ చాలా సులభమైనదని, అత్యుత్తమమైనది అని ఆ విధానాన్ని అవలంబించాలని కోరారు. ఇ.ఎం.డి, ఎఫ్.ఎస్.డి.లను సరళీకృతం చేయాలని కోరారు. పాత బిల్లుల చెల్లింపులపై ఒక నిర్దిష్టమైన హామీ ఇచ్చిన యడల గుత్తేదారులందరమూ పనులు చేపడతామని తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ గుత్తేదారులు తెలిపిన అన్నింటిని ఆచరణలోకి తీసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. వీటన్నిటినీ చెక్ లిస్టు చేయాలని ప్రధాన ఇంజనీర్ ను ఆదేశించారు. ఇప్పటివరకూ ఒక ఏడాది బిల్లులు మాత్రమే

పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన చెల్లింపులు చేస్తామని తెలిపారు. గుత్తేదారులు అందరూ టెండర్ లు వేసి, పనులు ప్రారంభించాలని, త్వరలోనే బిల్లులన్నీ చెల్లింపులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. విశాఖ అభివృద్ధి మీ అందరి మీద ఉంది కావున గుత్తేదారులు అందరూ నగర అభివృద్ధికై భాగస్వాములై విశాఖను ప్రగతి పథంపై నడిపించాలని సూచించారు. అనంతరం ప్రధాన ఇంజనీర్ పి. రవికృష్ణ రాజు మాట్లాడుతూ మేయర్, కమిషనర్ నుంచి నిర్దిష్టమైన హామీ లభించినందున యు.పి.హెచ్.ఎస్, పాత్ హోల్స్, వాటర్ వర్క్స్ పనులు అధికంగా ఉన్నందున వాటన్నింటికీ టెండర్లు పాల్గొని పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జివిఎంసి గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న మాజీ మంత్రి అవంతీ శ్రీనివాసరావు



సింహాచలం:శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని సోమవారం భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు మాజీ మంత్రి విశాఖ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు అవంతి శ్రీనివాస్ రావు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి కప్ప స్తంభం అలింగనం స్వామివారి దర్శనం వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఏఈఓ తిరు మల్లేశ్వరరావు స్వామివారి ప్రసాదాలను అందజేశారు వీరితో పాటు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీదేవి వర్మ రాజేశ్వరి పాల్గొన్నారు

# కొత్త పన్నులు రద్దు చెయ్యాలి

మధురవాడ : ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పన్నుల మరియు ధరల రూపంలో దాడి చేస్తున్నాయని మధురవాడ జోన్ సీపీఎం, సి పి ఐ కమిటీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలపై వేస్తున్న పన్నులును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్వతంత్ర నగర్ 67 వ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్ల కార్డులు ప్రదర్శించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వక్తలు మాటంల్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ధరలతో పాటు, కొత్తగా తెచ్చిన పన్నుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జగన్ మోహన్ పార్టీ ఇక మీదట కనిపించందంటూ హెచ్చరించారు. ప్రజలను కలిసి పీడిస్తున్న మోడీ,జగన్ లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు.

# అభివృద్ధి వికేంద్రీకరణే జగన్ ప్రభుత్వ ధ్యేయం

- విశాఖ మెగా జాబ్ మేళా విజయవంతమైంది
- చంద్రబాబు కుట్రలు  విశాఖకు కార్యనిర్వాహక రాజధాని రాకుండా ఆపలేవు
- ఆలయాలు, విగ్రహాలతో రచ్చ చేయాలనుకునే వారిని శ్రీరామచంద్రుడే చూసుకుంటాడు.
- వేట విరామ కాలంలో  మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- దేశానికి రోల్ మోడల్ గా ఏపీ సాగు విధానాలు

**- రాజ్యసభ సభ్యులు, విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అభివృద్ధి వికేంద్రీకరణే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు, విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై సోమవారం ట్విట్టర్ వేదికగా ఆయన స్పందించారు. విశాఖ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేసిన ఆయన విశాఖకు కార్యనిర్వాహక రాజధాని రావడం తథ్యమని వెల్లడించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎంత అడ్డుపడినా, ఎన్ని కుట్రలు చేసినా విశాఖకు కార్యనిర్వాహక రాజధాని వచ్చి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత కోసం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైందని అన్నారు. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందని తెలిపారు. గత వారం తిరుపతిలో దిగ్విజయంగా జరగగా తాజాగా విశాఖపట్నంలో విజయవంతమైందనన్నారు. విశాఖ జాబ్ మెళాలో 22,217 మందికి ఉద్యోగాలు వచ్చాయని,ఇది విశాఖ చరిత్రలో అత్యంత భారీ జాబ్ మేళా ఇదేనాని చెప్పారు.

**వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం**

ఇచ్చిన మాట ప్రకారం నాలుగు నెలల్లోనే విజయనగరం జిల్లా రామతీర్థం శ్రీ కోదండ రాముని ఆలయ పుననిర్మాణం పూర్తి చేసిందని వెల్లడించారు. రూ.3 కోట్ల వ్యయంతో బోడికొండపై పాత ఆలయం ఉన్న చోటే పునర్నిర్మాణం ,అదనపు వసతులు కల్పించడం జరిగిందని చెప్పారు. ఆలయాలు, విగ్రహాలతో రచ్చ చేయాలనుకునే వారిని ఆ శ్రీరామచంద్రుడే చూసుకుంటారని చెప్పారు. వేట విరామ కాలంలో ఒక్కో మత్స్యకార కుటుంబానికి ఇస్తున్న పది వేల రూపాయల ఆర్థిక సాయం వారి జీవితాలకు భరోసానిస్తోందని చెప్పారు. 1.24 లక్షల గంగపుత్రుల కుటుంబాలకు ఆలంబన అవుతుందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించి రెండు నెలలు సముద్రంలో వేటకు విరామం ఇచ్చి మత్స్య సంపద పునరుత్పత్తికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతి సాగు విధానాలలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. దీనిపై మన రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పని చేసేందుకు కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ త్వరలో ఎంవోయూ చేసుకోనుందని ఆయన చెప్పారు. ఏపీని ఆదర్శంగా తీసుకొని ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు పలు రాష్ట్రాలు ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు..

# ఘనంగా కోదండరామాలయ పునఃప్రతిష్టా మహోత్సవం

**- తరలివచ్చిన నేతలు, ఉన్నతాధికారులు  - ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం:**

**- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ - రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తాం  : మంత్రి బొత్స**



విజయనగరం / నెల్లిమర్ల(విజయభాను న్యూస్) : శ్రీ కోదండరామస్వామి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవం రామతీర్థంలోని బోడికొండ (నీలాచలం)పై సోమవారం అత్యంత ఘనంగా జరిగింది. ఆగమ శాస్త్ర పండితుల పర్యవేక్షణలో, సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని, హనుమస్సమేత శ్రీ సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్టించారు.

వేదపండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం, ఉదయం 7 గంటల 37 నిమిషాలకు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం రుష్యక్సేన ఆరాధనతో ప్రతిష్టా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనుంతరం శాస్త్రబద్ధంగా పుణ్యావహచనం, అగ్ని ప్రజ్వళన, రత్నాన్యాసం, యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంబ ప్రతిష్ట, కలశ శిఖర ప్రతిష్ట, ఏకశాల పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశారు. రామతీర్థం శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రధానార్చకులు ఖండవల్లి సాయిరామాచార్యుల పర్యవేక్షణలో, తిరుమల తిరుపతి దేవస్థానం, ద్వారకా తిరుమల దేవస్థానం ఆగమ పండితుల నేతృత్వంలో, శుక్రవారం నుంచే వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీకారం చుట్టిన ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవాలు, సోమవారం నిర్వహించిన శాంతి కల్యాణంతో ముగిశాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంఎల్సిలు డాక్టర్ సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, ఎంఎల్ఏలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎంపిపి అంబళ్ల సుధారాణి, ఆర్‌డిఓ అప్పారావు, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ వి.శ్రీనివాసరెడ్డి, దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ ఈఓ బ్రమరాంభ, జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ జె.వినోద్ కుమార్, రామతీర్థం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డివివి ప్రసాదరావు, తాశీల్దార్ రమణరాజు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం : ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**

శ్రీ కోదండరామస్వామి ఆలయ పునః ప్రతిష్ట అనంతరం, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రి బొత్స సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, కొండ దిగువనున్న శ్రీ సీతారామస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ, అతి తక్కువ కాలంలోనే ఆలయాన్ని పునర్‌నిర్మించి, విగ్రహాలను పునఃప్రతిష్ట చేయడం, ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం రాష్ట్రంలో వివిధ చోట్ల ఆలయాలను ధ్వంసం చేసి, ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నించారని, అటువంటి వారికి ఆ దేవుడే తగిన శాస్తి చేస్తాడని అన్నారు. దేవుడిపై ఎంతో విశ్వాసం ఉన్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, చిత్తశుద్ధితో కృషి చేసి, సుమారు రూ.3కోట్ల వ్యయంతో ఆలయాన్ని కొద్ది కాలంలోనే పునర్‌నిర్మించారని చెప్పారు. బోడికొండపై విగ్రహాలను ధ్వంసం చేసిన దుశ్చర్యకు సంబంధించి, కేసు దర్యాప్తు జరుగుతోందని, దోషులను పట్టుకొని తీరతామని మంత్రి చెప్పారు.

**రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేందుకు ప్రతిపాదనలు**

**విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ**

రామతీర్థంలో శ్రీరామ నవమి వేడుకలను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించే ప్రతిపాదన ముఖ్యమంత్రి వద్ద పరిశీలనలో ఉందని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఉత్తరాంధ్రలో రామతీర్థం శ్రీ సీతారామస్వామి ఆలయ ఎంతో ప్రసిద్ధి అని, భద్రచలంలో శ్రీరామ నవమి రోజు జరిగినట్టే, ఇక్కడ కూడా అదే సంప్రదాయంలో వేడుకలు జరుగుతాయని అన్నారు. ఆగమ పండితులు, చిన జీయర్ స్వామివారు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం, సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం జరిగిందని చెప్పారు. శ్రీ సీతారాముల దయతో ఈ ప్రాంతం శుభిక్షంగా ఉండాలని బొత్స ఆకాంక్షించారు.

**దేవాదాయశాఖ ఇంజనీర్లకు సన్మానం**

కేవలం 110 రోజుల్లోనే కొండపై ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసిన దేవాదాయశాఖకు చెందిన పలువురు ఇంజనీర్లను మంత్రులు కొట్టు సత్యనారాయణ, బొత్స సత్యనారాయణ చేతులమీదుగా, దేవాదాయశాఖ కమిషనర్ ఎం.హరి జవహర్‌లాల్ సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గేష్‌కుమార్, డిఇఇలు కెవిసి కృష్ణ, ఎఇ భానుచంద్, సైదా, ఎఇ భానుచంద్ సన్మానాన్ని అందుకున్నారు.

# 26న వర్సిటీ 97వ వ్యవస్థాపక దినోత్సవం

## కట్టమంచి ఆలోచనలకు రూపం




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : 97వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటూ శతాబ్ధం దిశగా అడుగులు వేస్తోంది. ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే ఉద్దేశంతో, విద్యను అందరికీ అందించాలనే ఆశయంతో కట్టమంచి రామలింగారెడ్డి చేసిన పోరాట ఫలితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని 1926లో ప్రారంభించారు. ఆంధ్రవిశ్వ విశ్వకళాపరిషత్ ఎందరో మేధావులను, మహానుభావులను అందించి దేశంలోనే ప్రత్యేకతను చాటుకుంటోంది. మనం పేదవాళ్లం కావచ్చు, బిచ్చగాళ్లం కానవసరం లేదు అనే నినాదంతో ఆంధ్రులకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలని నాటి పాలకులతో కట్టమంచి రామలింగారెడ్డి పోరాటమే జరిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యునిగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. చివరకు ఆయన పోరాట ఫలితంగా వర్సిటీ ఏర్పాటును నాటి పాలకులు అంగీకరించడంతో ఏయూ ఆవిర్భావం సాకారం అయ్యింది. దీనితో వివిధ ప్రాంతాల ప్రజలు తమ వద్ద వర్సిటీని నెలకొల్పాలని కోరారు.దూరదృష్టి కలిగిన కట్టమంచి అన్ని వనరులు ఉన్నచోటే వర్సిటీ ఏర్పాటు చేయడం సరైనదని భావించారు. విశాఖపట్నంలోని వాల్తేరులో ఆంధ్రుల మెట్టమెదటి విశ్వవిద్యాలయం ఆంధ్రవిశ్వకళాపరిషత్‌ను స్థాపించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగంగా ఆదర్శవంతమైన ఆచార్యులను ఆహ్వానించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, సర్ సి.వి రామన్, సర్ శాంతి స్వరూప్, ఆచార్య చంద్రశేఖర్ వంటి వారిని వర్సిటీకి ఆహ్వానించారు. వీరిని జాతీయ బహుమతి నిధిని ఏర్పాటు చేసి బహుమతులు అందజేసి గౌరవించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని విజయవాడ తాత్కాలిక కేంద్రంగా 1926లో ఏర్పాటు చేశారు. అనంతరం 1929లో విశాఖకు తరలించారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో కొద్దికాలం వాల్తేరు నుంచి గుంటూరుకు ఏయూను మార్చారు. 1946లో తిరిగి వాల్తేరుకు మార్పు చేయడం, శాస్వతంగా ఇక్కడే వర్సిటీ నిర్వహణ జరపడం సాధ్యపడింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్‌ఆఫ్ ఆర్ట్సను 1931 జూలై 1వ తేదీన ప్రారంభించారు. తొలుత కేవలం తెలుగు సాహిత్యం, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, పాలిటిక్స్ సబ్జెక్టులుగా ప్రారంభమైంది. తరువాతి సంవత్సరం జైపూర్ సంస్థానాధీశులు జెవిడి విక్రమ్ దేవ్ వర్మ సహకారంతో కాలేజ్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీని ప్రారంభించారు. తొలుత భౌతికశాస్త్రం, రసాయన శాస్త్ర హానర్స్ కోర్సులు ఆరంభించడం జరిగంది. నేడు ఆర్ట్స్-కామర్స్, సైన్స్, ఫార్మశీ, న్యాయ, ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్, ఐఏఎస్ఇ కళాశాలలతో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా దూసుకుపోతోంది. వర్సిటీ తొలినాళ్లలో బలమైన పునాదులను వేయడంలో ఆచార్య టి.ఆర్ శేషాద్రి, డాక్టర్ ఎస్.సూరి భగవంతం, ఆచార్య హిరేన్ ముఖర్జీ, ఆచార్య హుమయూన్ కబీర్, డాక్టర్ వి.కె.ఆర్.వి రావు, వంటివారెందరో వర్సిటీలో పనిచేసే దిశగా కట్టమంచి రామలింగారెడ్డి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను అందించాయి. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ ఏయూ పూర్వవిద్యార్థి. భౌతిక శాస్త్రంలో విశిష్ట పరిశోధనలు జరపడంలో ఆయన కృషి నిరుపమానం. ప్రపంచ గణాంక శాస్త్ర నిపుణుడు ఆచార్య సి.ఎస్ రావు ఏయూ పూర్వవిద్యార్థే. తరువాతి కాలంలో వచ్చిన ఉపకులపతులు ఆచార్య వి.ఎస్ క్రిష్ణ, ఎల్.బుల్లయ్య , ఆచార్య మద్ది గోపాల కృష్ణారెడ్డి వంటి వారెందరో వర్సిటీ అభివృద్ధికి విశేష కృషిచేశారు. నాణ్యత ప్రమాణాలను నిలుపుకుంటూ అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా లక్షలాది మంది మేధావులను, దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను అందించే కార్యక్రమాన్ని ఏయూ సమర్ధవంతంగా దశాబ్ధాలుగా నిర్వర్తిస్తోంది. విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన నాక్ గుర్తింపును ఏ గ్రేడ్‌ను నిలుపుకుంటూ వస్తోంది.విశ్వవిద్యాలయం ప్రస్తుతం 313కుపైగా కోర్సులను అందిస్తోంది. దూరవిద్య కేంద్రం సైతం లక్షలాది మందికి విద్యను చేరువ చేస్తోంది. విశ్వవిద్యాలయం నగరం మధ్యంలో సువిశాలమైన 422 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిలో 121 భవనాలు పరిపాలన, బోధన, పరిశోధనలకు ఉపయుక్తంగా నిలుస్తున్నాయి. విద్యార్థులకోసం ప్రత్యేకంగా 23 హాస్టల్స్‌లో ఉండగా వీటిలో 10 హాస్టల్స్ కేవలం విద్యార్థినులకు నిర్మించారు. అదనంగా పలు హాస్టళ్లనుసైతం నిర్మిస్తున్నారు. వీరితో పాటు వందలాది మంది విదేశీ విద్యార్థులు సైతం వర్సిటీలో ఉన్నత విద్యను అభ్యశించడానికి వస్తున్నారు. వీరికోసం ప్రత్యేకంగా మూడు హాస్టల్స్‌ను నిర్మించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన జాతీయ సైన్స్ కాంగ్రేస్‌ను 2008లో నిర్వహించింది.నాటి భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింఘ్ దీనిని ప్రారంభించి ఏయూను 'మేగ్నిఫిషియంట్ యూనివర్సిటీగా' అభివర్ణించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దార్శనిక నిర్ణయాలు, చొరవతో వర్సిటీ బోధన, పరిశోధన రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. విద్యార్థి కేంద్రంగా అభివృద్ధి




కార్యక్రమాలు జరుగుతున్నాయి.నాస్కామ్‌తో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, రూసా 2లో భాగంగా ఏర్పాటైన ఇంటర్నేషనల్ ఎంబిఏ కోర్సు, ఫుడ్ టెస్టింగ్, జెనిటిక్, ఫార్మశీ ప్రయోగశాలలు, ఐపిఆర్ చెయిర్ ఏర్పాటు, చెయిర్ ప్రొఫెసర్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్‌లు వర్సిటీని మరింత ఉన్నతంగా నిలుపుతున్నాయి. మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణం పూర్తిచేసుకుంటోంది. శతాబ్ధానికి ఉత్సాహంగా పరుగులు తీస్తున్న ఏయూ రానున్న కాలంలో రాష్ట్రంలో, దేశంలో అత్యుత్తమ విద్యా కేంద్రంగా తన ప్రతిభను చాటనుంది.



# స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకున్న మంత్రి విడదల రజిని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి విడదల రజని విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం విశాఖ వచ్చిన విడదల రజని పీఠాధిపతుల ఆశీస్సుల కోసం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించారు. వైద్య ఆరోగ్య శాఖను విజయవంతంగా నిర్వహించేలా దీవించమంటూ పీఠాధిపతులను కోరారు. అనంతరం రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అప్పన్న ను దర్శించుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు మరియు విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి విడదల రజిని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ ఈ ఓ ఎం వి సూర్య కళ స్వాగతము పలికి ముందుగా కప్ప స్తంభం ఆలింగనం చేయించి నాదస్వర లతో బేడా ప్రదక్షణ చేయించి స్వామివారి దర్శనం తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము చేయించి స్వామివారి ప్రసాదాలను ఈ ఓ ఎం వి సూర్య కళ అందజేశారు వీరితో ఆలయ ఏ ఈ ఓ తిరుమలశ్వరరావు పర్యవేక్షణ పాలూరి నరసింహారావు స్వామివారి పాలకమండలి సభ్యులు రాజేశ్వరి శ్రీదేవి వర్మ పాల్గొన్నారు.



# గీతం దంత వైద్య విభాగాల ఆధునీకరణ

**గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్**



సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : విశాఖ నగర ప్రజలకు నామ మాత్రపు రుసంతో దంత వైద్య పరీక్షలు, చికిత్స అందిస్తున్న గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రిలను ఆధునికీకరించి మరింత మెరుగైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నామని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ఆవరణంలో నూతన ఆధునిక పరికరాలతో ప్రీమియం డెంటల్ క్లీనిక్‌ను సోమవారం ఆయన జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజులతో కలసి ప్రారంభించారు. గీతం దంత కళాశాలను దేశంలోనే అత్యుత్తమ దంత కళాశాలగా అభివృద్ధి చేయడానికి వైద్య సేవలలో ఉన్నత ప్రమాణాలతో పాటు వైద్యులు పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ దంత వైద్య పరిశోధనలకు త్వరలో వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ఆస్పత్రి బోధన, బోధనీతర సిబ్బంది పాల్గొన్నారు.



## మేనుఫేక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీ వి ఎం సీ భీమిలీ జోన్ తగరపువలస శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరి యజమానులు ఆదిమూలం నాగరాజు, ఆదిమూలం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మేనుఫేక్చరింగ్ యూనిట్ ను విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపనందేంద్ర సరస్వతి స్వామి,స్వాత్మా నందేంద్ర సరస్వతిస్వాములు సోమవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, విఎంఆర్డీఏ చైర్ పర్సన్ ఆక్కరమాని విజయనిర్మల, సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ మావూరి వెంకటరమణ, మాజీమంత్రి ఆర్ఎస్ డిపి అప్పల నర్సింహరాజు, 1,3 వార్డుల కార్పొరేటర్లు అక్కరమాని పద్మావతి,గంటా అప్పలకొండ, రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు, కె. ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల బీచ్ క్లీనింగ్

సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : స్థానిక ఆర్‌కెబీచ్ పరిధిలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం వైఎమ్‌సి నుంచి ఆర్‌కెబీచ్ వరకు బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సమాజం మరియు ప్రకృతి దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ ఎస్ వలంటీర్లు వివిధ గ్రూప్‌లుగా ఏర్పడి ఆర్‌కెబీచ్‌లో ఉన్న చెత్తను సేకరించి జివిఎమ్‌సికి అందజేశారు.

బీచ్‌లో వ్యర్థాలు మరియు ప్రకృతి వైపరీత్యాలు వల్ల బీచ్‌ను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో అక్కడ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరక్టర్ ప్రొఫెసర్ అమిత్ భద్రా వలంటీర్లును అభినందించారు.

# నిర్ధిష్ట సమయానికే “క్లాప్” వాహనాలు పాయింట్ వద్ద ఉండాలి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిర్దేశించిన సమయానికి “క్లాప్” వాహనాలు పాయింటుల వద్ద ఉండాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్-3, 20వ వార్డు పరిధిలోని చిన్నవాల్తేరు ప్రధాన రహదారి, ఈస్ట్ పాయింట్ కోలనీ, రజక వీధి, అమ్మవారి వీధి, మదురవీధి తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ నక్కెళ్ళ లక్ష్మితో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ “క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్)”లో భాగంగా కేటాయించిన చెత్త తరలించే వాహనాలను ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండే పిన్ పాయింట్ వారిగా ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ప్రతీ వాహనానికి రూట్ మ్యాపుతో పాటు టైం ప్రకారం ఆయా ప్రాంతాలలో వాహనం ఉండాలని, అదే విధంగా వాహన సమయాన్ని రూట్ మ్యాపులో పొందుపరచాలని ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీలు 30 శాతం వసూలు జరిగిందని, ప్రజలకు యూజర్ చార్జీలపై అవగాహన కల్పించి వేగవంతం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. వార్డులో రోడ్లు, కాలువలు శుభ్రంగా లేకపోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మధ్యాహ్నం రోడ్లు, కాలువలు, గెడ్డలను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. చెత్త సేకరణ, చెత్త తరలింపులో అలసత్వం ప్రదర్శించరాదని శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. రజక వీధిలోని స్థానిక ప్రజలను చెత్త సేకరణపై ఆరా తీసి, తడి-పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. ప్రధాన వీధులలోని అవసరం ఉన్న చోట్ల కాలువల పైకప్పులు ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కు కమిషనర్ దృష్టికి తీసుకు రాగా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని, స్వచ్ఛత పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా పనిచేయాలని, సిటిజన్ ఫీడ్ బ్యాకులపై ప్రజలకు అవగాహన కల్పించి, సిటిజన్ ఫీడ్ బ్యాకులను వేగవంతం చేయాలని అధికారులను ఆదిశించారు.

ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడరాడని, దుకాణాదారులు, టిఫిన్ సెంటర్ వారు ప్లాస్టిక్ వాడరాడని, ప్రతి దుకాణం ముందు 3 రంగుల చెత్త డబ్బాలు ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని, ప్లాస్టిక్ సంచులు బదులుగా గుడ్డ, నార సంచులను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. నిబద్దతతో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సీనియర్ పారిశుధ్య కార్మికులను కమిషనర్ సన్మానించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఏసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, ఇ.ఇ. శ్రీనివాస రావు, డి.ఇ., ఎ.ఇ., శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com